GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 295 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 29-2025 | పేజీలు : 3

## భూదాన్ భూముల వ్యవహారం


- పాతబస్తీలో ఈడీ అధికారుల సోదాలు

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**



పాతబస్తీలోని సంతోషన్?నగర్?, యాకుత్?పురాలో ఈడీ అధికారులు సోదాలు చేశారు. భూదాన్? భూముల వ్యవహారంలో ఈ తనిఖీలు చేపట్టారు. పలువురు ఐఏఎస్?, ఐపీఎస్?లకు ఈఐపీఎల్? కంపెనీ భూములు విక్రయించింది. ఈఐపీఎల్? కంపెనీకి సుకూర్? బినామీగా ఉన్నట్లు ఈడీ ఆరోపిస్తుంది. ఈ క్రమంలో సుకూర్?, అతడి బంధువు షర్ఫన్?, మరో ఇద్దరి ఇళ్లలో సోదాలు నిర్వహించింది. ఈ కేసులో ఇప్పటికే అప్పటి రంగారెడ్డి కలెక్టర్, మహేశ్వరం తహసీల్దార్?ను ఈడీ విచారించింది. భూదాన్ భూమికి లేఅవుట్ వేసి విక్రయించిన మునావర్‌ఖాన్, ఖదీర్ ఉన్నిసా ఇళ్లల్లో అధికారులు సోదాలు చేశారు. గతంలో ఇదే కేసులో ఐఏఎస్ అమోయ్‌కుమార్‌ను ఈడీ విచారించింది. మీర్‌పేట పరిధి విరాట్‌నగర్‌లో సుకూర్ అనే వ్యక్తి ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించింది.

# అక్కసు వెళ్లగక్కారు



## కేసీఆర్ ప్రసంగంపై సీఎం రేవంత్ రెడ్డి

- సంపాదనే మార్గంగా కొందరు అధికారులు
- మావోయిస్టుల విషయంలో జానారెడ్డితో భేటీ

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్? రజతోత్సవ సభపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి తమపై నిందలు వేస్తున్నారని, బీఆర్?ఎస్?ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని, కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారని, ఆయన ప్రసంగంలో స్పష్టత లేదని అన్నారు. రాహుల్‌గాంధీకి, తనకు గ్యాప్ ఉందనడం అవాస్తవమని, రాహుల్‌కు, తనకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదని తెలిపారు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారని, దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని అన్నారు.

**పార్టీ నేతలే నష్టపోతారు :**

ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోనే టైమ్‌పాస్ చేస్తున్నారని, ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని, ఎమ్మెల్యేలు వెళ్తేనే ప్రజల్లోకి పథకాలు వెళ్తాయని, పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు.

**సబ్జెక్ట్ ఉన్నవాళ్లకే ప్రాధాన్యత ఇవ్వాలి**



ఆపరేషన్ కగార్‌పై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని, పార్టీ నిర్ణయం తర్వాత ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారుల విషయంలో ప్రభుత్వం కొంత సమన్వయం పాటించాలని, అందరూ మన వాళ్లు ఉండరని, మనవాళ్లుగా మార్చుకోవాలని తెలిపారు. భూభారతి, ధరణిపై నవీన్ మిట్టల్‌కు పూర్తి అవగాహన ఉందని, అవగాహన ఉన్న నవీన్ మిట్టల్‌ను బదిలీ చేయలేమని అన్నారు. సంపాదనే మార్గంగా కొందరు అధికారులు ఉన్నారని ఆరోపించారు. సంపాదనే మార్గంగా ఉన్న వారికంటే సబ్జెక్ట్ ఉన్నవాళ్లకే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

**మావోయిస్టుల విషయంలో జానారెడ్డితో భేటీ**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కె. జానారెడ్డి , ప్రభుత్వ సలహాదారు కే. కేశవ రావు తో చర్చలు జరిపారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని శాంతి చర్చల కమిటీ కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం కలిగిన జానారెడ్డి గారితో భేటీ అయ్యారు. శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ , ప్రొ. హరగోపాల్ తో పాటు పలువురు ప్రతినిధులు ముఖ్యమంత్రి గారిని కలిసి మావోయిస్టులతో చర్చలు జరిపే అంశంపై ఒక వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయంలో కేంద్రంతో సంప్రదింపులు జరపాలని కమిటీ ప్రతినిధులు కోరారు. నక్సలిజాన్ని ఒక సామాజిక కోణంలో చూస్తున్నందున ఈ అంశంలో ఏ విధంగా ముందుకు వెళ్లొచ్చనే అంశంపై జానారెడ్డి గారు, కేశవరావు గార్లతో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు.



## రాజీవ్ యువ వికాసం పథకం

- ఎంపికకు దరఖాస్తుల వడపోత

**టీ మీడియా, ఏప్రిల్ 28, హైదరాబాద్ బ్యూరో:**

రాజీవ్ యువ వికాసం పథకం మంజూరుకు దరఖాస్తులు చేసుకున్న వారిలో జిల్లాలో లబ్ధిదారుల ఎంపికకు అధికారులు దరఖాస్తుల వడబోత కార్యక్రమాన్ని అధికారులు వేగవంతం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు అర్హుల జాబితాను తయారుచేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో మండల, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. తొలుత ఆన్లైన్?లో చేసుకున్న దరఖాస్తులను కార్పొరేషన్ల వారీగా విభజించారు. ఆ దరఖాస్తులను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్హులను ఎంపిక చేయాల్సిందిగా జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

**కమిటీల పర్యవేక్షణలోనే ఎంపిక**

మండల, పట్టణ స్థాయిలో పురపాలక కమిషనర్, ఎంపీడీవో కన్వీనర్‌గా మండల ప్రత్యేక అధికారి, సంబంధిత కార్పొరేషన్‌కు చెందిన ఒక అధికారి, డీఆర్‌డీవో నుంచి ఒకరిని, బ్యాంక్ మేనేజర్, సభ్యులుగా నియమించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ కన్వీనర్‌గా ఎనిమిది మంది వివిధ శాఖల అధికారులతో పాటు బ్యాంక్ అధికారి సభ్యులుగా ఉంటారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులను పరిశీలిస్తారు. దరఖాస్తుదారుల్లో గతంలో ఐదు సంవత్సరాలుగా కార్పొరేషన్ల నుంచి రుణాలు పొందారా? ఆ కుటుంబంలో గవర్నమెంట్ ఉద్యోగులు ఉన్నారా? వారి ఆర్థిక స్థితిని పరిశీలించి మండల కమిటీకి ఇస్తారు. అక్కడి నుంచి జిల్లా కమిటీకి పంపిస్తారు. లబ్ధిదారుడు ఎంచుకున్న యూనిట్లను అనుసరించి రాయితీలు అందనున్నాయి. రూ. 50,000 నుంచి రూ. 4,00,000 లక్షల వరకు రుణాలను అందిస్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని, కమిటీల పర్యవేక్షణలోనే పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నట్లు రాజీవ్ యువ వికాసం మహబూబాబాద్ జిల్లా నోడల్ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె శ్రీనివాసరావు అన్నారు.

## పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి

- మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలన

**టీ మీడియా,ఏప్రిల్ 28,,ఖమ్మం:**



ఖమ్మం నగరంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులలో భాగంగా మురుగు నీటి పైప్ లైన్ పనులు రాబోయే వర్షాకాలం లోగా పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

సోమవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి స్థానిక బైపాస్ రోడ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణపనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి అమృత్ 2.0 పథకం క్రింద దాదాపు 189 కోట్ల 50 లక్షలతో చేపట్టిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనులు నిర్మాణంలో ఉన్నాయని, ఈ పథకంలో బాగంగా ఖానాపురం ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ నిర్మించి, అంతర్గతపైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలిస్తామనిఅన్నారు. ధంసలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం, పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించి శుద్ధి చేస్తారన్నారు. వర్షా కాలం వచ్చే లోపు వర్షపు నీటి కాలువ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యు.జి.డి. పనులు ఎలాజరుగుతున్నాయి ఎంతవరకు వచ్చాయనే అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి అవ్వడం కోసం రోజుకి అదనపు సిబ్బంది, జే.సి.బి. వాహనాలు ఉపయోగించాలని అన్నారు. రోజుకి ఎన్ని మీటర్లు పని జరుగుతుంది అనేది అధికారులు అడిగి తెలుసుకుని, ఈ రెండు నెలల్లో సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి కావాలని, వర్షాకాలంలోపు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేసి పనులు చేయాలని అన్నారు. యూ.జి.డి. పనుల పర్యవేక్షణకు మరోసారి వచ్చేసరికి ఎంత పనిచేశారు అనేది పరిశీలిస్తానని అప్పటి కల్లా వర్క్ లో ప్రోగ్రెస్ ఉండాలని పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైరా రోడ్ లోని యూజీడిని సందర్శించి ఎన్ని రోజులలో పనులు పూర్తి చేయగలుగుతాము అనే విషయమై పూర్తి నివేదిక తనకు ఇవ్వాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వాసులకు సన్న బియ్యం

- పంపిణీకి ఏర్పాట్లు

**టీ మీడియా, ఏప్రిల్ 28, హైదరాబాద్ :**

రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. ఏప్రిల్? 1న ప్రారంభమైన బియ్యం పంపిణీ అన్ని జిల్లాల్లో జోరుగా కొనసాగుతోంది. పేద, మధ్య తరగతి వారు సన్నబియ్యంతో అన్నం వండుకొని తింటూ ఎంతో ఆనందపడుతున్నారు. అయితే హైదరాబాద్?లో మాత్రం సన్నబియ్యం పంపిణీ ఊసే లేదు. ఎందుకంటే ఏప్రిల్? 23న స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా మహానగరంలో సన్నబియ్యం పంపిణీని ఎన్నికల సంఘం నిషేధించింది. అయితే ఎన్నికల కోడ్? ముగియడంతో హైదరాబాద్? జిల్లా వాసులకు సన్నబియ్యం పంపిణీ అందుబాటులోకి రానుంది. గ్రేటర్? పరిధిలోని మేడ్చల్?, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఇప్పటికే సన్నబియ్యం పంపిణీ కాగా, ఎన్నికల కోడ్? నేపథ్యంలో హైదరాబాద్? జిల్లాలో బియ్యం పంపిణీ కాలేదు. మార్చి 24న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో హైదరాబాద్?లో మాత్రం సన్నబియ్యం పంపిణీకి బ్రేకులు పడ్డాయి. ఈ నెల 25న ఎన్నిక ముగియడంతో కోడ్? ముగిసినట్లైంది. ప్రస్తుతం గ్రేటర్? పరిధిలో నగరంలోని 587 చౌక దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీకి పౌర సరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. సీఆర్?ఓ (హైదరాబాద్? చీఫ్? రేషనింగ్ ఆఫీసర్) పరిధిలో 6.39 లక్షల రేషన్ ?కార్డులు ఉన్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా హైదరా బాద్? మినహా మిగిలిన ఇతర జిల్లాల్లో ఏప్రిల్ నుంచే సన్నబియ్యం పంపిణీ జరుగు తోంది. హైదరాబాద్?లో మాత్రం దొడ్డు బియ్యం పంపిణీ అయింది. అయితే హైదరా బాద్? ప్రతినిధులు మాత్రం సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



**సన్నబియ్యానికి అధికారుల ఏర్పాట్లు**

రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు వచ్చిందని, సన్నిబియ్యం పంపిణీ కోడ్ ఉల్లంఘన పరిధిలోకి వస్తుందని ఎన్నికల కమిషన్ అధికారులు వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నిక ముగియడంతో హైదరాబాద్? పరిధిలోని రేషన్?షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ హైదరాబాద్?లోని ఉన్నతాధికారి ఒకరు స్పష్టత ఇచ్చారు.



## ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలి

- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు

**టీ మీడియా,ఏప్రిల్ 28,హైదరాబాద్ :**

ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వ బలగాలు మావోయిస్టులపై హత్యా కాండ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, ఆ ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ప్రతినిధులను చర్చలకు పిలవాలని

మిగతా 3లో..

## జనంలోకి వెళ్ళండి

- ఎమ్మెల్యేలకు రేవంత్ హెచ్చరికలు

**టీ మీడియా,ఏప్రిల్ 28,హైద్రాబాద్ బ్యూరో:**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పార్టీ ఎమ్మెల్యేల విషయంలో అంత సంతృప్తిగా లేరు. వారు ప్రజలకు వద్దకు వెళ్లడం లేదని%ొ% హైదరాబాద్‌లోనే టైం పాస్ చేస్తున్నారని ఆయన ఫీలవుతున్నారు. అదే సమయంలో పదవుల కోసం ధిక్కరణ వ్యాఖ్యలు చేస్తూండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి .. తనను నమ్ముకుంటే మేలు జరుగుతుందని సలహా ఇచ్చారు. అద్దంకి దయాకర్ ను రేవంత్ రెడ్డి ఉదాహరణగా చూపించారు. ఆయనకు ఎమ్మెల్సీ ఇప్పిస్తానని హామీ ఇచ్చానని ఇప్పించాన్నారు. పదవులు రాని వాళ్లు ఓపికగా ఉండాలని.. తొందరపడితే నష్టపోతారని హెచ్చరించారు. సీఎల్పీ సమావేశం పెట్టి ఎమ్మెల్యేలను ప్రజల్లోకి వెళ్లాలని చెప్పినా వెళ్లడం లేదని.. కొంత మంది ఎమ్మెల్యేలు పార్టీ లైన్ దాటిపోయారని రేవంత్ స్పష్టం చేశారు. వారు మారకపోతే భవిష్యత్ ఉండదని కూడా స్పష్టం చేశారు. అదే చిట్ చాట్‌లో కేసీఆర్ పై రేవంత్ విమర్శలు చేశారు. ఎల్కతుర్తి సభలో అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడారని.. ఖజానాను లూటీ చేసి.. ఇప్పుడు ఏమీ చేయడం లేదని కేసీఆర్ అంటున్నారని మండిపడ్డారు. తాను ముఖ్యమంత్రి అయిన రెండో రోజునే కేసీఆర్ గుండె పగిలిందన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి తన పాలనపై చర్చ జరుగుతుందని. ఇప్పుడు చేసే ప్రచారం అంతా ఉత్తదేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు మరో ఐదేళ్లు అవకాశం ఇస్తారని రేవంత్ గట్టి నమ్మకంతో ఉన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

- ఐదుగురు మృతి, ఇద్దరికి సీరియస్!

**టీ మీడియా,ఏప్రిల్ 28,తిరుపతి :**

జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దైవ దర్శనానికి వస్తూ ఐదుగురు మృతి చెందారు. ఓ కారు అదుపు తప్పి కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం నేంద్రకుంట

మిగతా 3లో..

# ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్టానుసారం

- జీవో 135 నిర్లక్ష్యం
- పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

**టీ మీడియా, ఏప్రిల్ 28, వనపర్తి బ్యూరో :**


వనపర్తి జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. ఇష్టానుసారంగా రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ లక్షల రూపాయలు దండు కుంటున్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టుకు వ్యతిరేకంగా ఆస్పత్రుల నిర్వాహకులు డబ్బు సంపాదనే ధ్యేయంగా రోగుల నుంచి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. యాక్టు ప్రకారం ఆస్పత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లలో అందిస్తున్న వైద్య సేవలు, టెస్టులు, వాటి ధరల వివరాలను ఆస్పత్రి ఆవరణలో బోర్డుపై తెలుగులో రాసి ప్రదర్శించాలి. పదుల సంఖ్యలో మాత్రమే యాక్టు ప్రకారం ఫీజుల వివరాలను ప్రదర్శిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పేరుతో ఆస్పత్రుల యాజమాన్యాలు యాక్టు నిబంధనలను పట్టించుకోకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్, రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, పెబ్బేరు రోడ్డు, కొత్తకోట రోడ్డు, తదితర ఏరియాలో ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రధానంగా ఆర్థోపెడిక్, కార్డియాలజీ, న్యూరాలజీ, గైనకాలజీ, నెప్రాలజీ, జనరల్ మెడిసిన్, ఈఎన్టీ, కంటి, డెంటల్ తదితర విభాగాలకు చెందిన ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అందులో అనేక ఆస్పత్రుల్లో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ కొన్ని ఆస్పత్రుల్లో అత్యవసర పరిస్థితుల సాకు చూపి ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందించకుండా లక్షల రూపాయలను రోగుల బంధువుల నుంచి వసూలు చేస్తున్నారు. చికిత్స అందించిన తరువాత ఆరోగ్యశ్రీ కింద తిరిగి బిల్లులు పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనేక ఆస్పత్రుల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఫీజులు వసూలు




చేస్తున్నారు. చిన్న జ్వరం వచ్చి ఆస్పత్రికి వెళ్లినా డెంగీ, గుండె, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, మూత్ర, రక్త, మలేరియా, టైఫాయిడ్, వంటి ఊపిరితిత్తులు, మూత్ర, రక్త, మలేరియా టైఫాయిడ్ వంటి అన్ని రకాల పరీక్షలు చేయించి పరీక్షల పేరుతో వేలకు వేల రూపాయలు దండు కుంటున్నారు. వ

**తనిఖీలు పెంచితేనే కట్టడి**

ప్రైవేట్ ఆస్పత్రులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు పెంచాల్సిన అవసరం ఉంది. జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు, ప్రోగ్రాం అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు. వారందరూ విధిగా ప్రైవేటు ఆస్పత్రులను సందర్శించి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యార్డు అమలు చేస్తున్నారా లేదా అని తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ నామమాత్రంగా తనిఖీలు చేస్తుండడంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీకి అడ్డూ అదుపు




లేకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ప్రైవేట్ ఆస్పత్రుల్లో యాక్టును అమలు చేయించి ఫీజుల దోపిడీని అరికట్టాలని జీవో 135 లోని 9 పాయింట్లు ప్రైవేట్ ఆస్పత్రులు నిర్లక్ష్యం చేయకుండా చూడాలనిజిల్లా ప్రజలు కోరుతున్నారు..




# గృహజ్యోతికి దూరమవుతున్న లబ్ధిదారులు

- జాగ్రత్తలు పాటిస్తే కరెంటు ఆదా



**టీ మీడియా, ఏప్రిల్ 28, హైదరాబాద్ బ్యూరో:**

ఎండలు మండిపోతున్నాయి. ఇళ్లలో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం పెరగడంతో విద్యుత్తు వాడకం రెట్టింపైంది. రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. కానీ చాలా మంది అర్హులు జీరో బిల్లును పొందలేకపోయారు. అందుకు కారణం విద్యుత్తు వినియోగం 200 యూనిట్లకు పైగా వాడటం వల్లనే. ఈ సంవత్సరం ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌లో కలిపి నిజామాబాద్? జిల్లావ్యాప్తంగా 16,138 మంది గృహజ్యోతికి దూరమయ్యారు. ఒక్క ఏప్రిల్‌లోనే 15,695 మందికి పథకం వర్తించలేదంటే వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. మేలో మరింత మంది దూరమయ్యే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో పొదుపుగా వాడుకుంటే మేలని విద్యుత్తు శాఖ ఎస్?ఈ రవీందర్ సూచించారు.

**ఆదా కావాలంటే ఇలా చేయాలి**

మార్కెట్‌లో వివిధ కంపెనీల విద్యుత్తు ఉపకరణాలు ఉన్నాయి. ఎయిర్ కండీషన్ (ఏసీ), కూలర్లు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఎల్ఈడీ బల్బులు 1–5 స్టార్ రేటింగ్‌తో విక్రయిస్తారు. ఇందులో 5 స్టార్ రేటింగ్ పరికరాలు తక్కువ విద్యుత్తు కాలుస్తాయి. ఐఎస్ఐ మార్కు పరికరాలు సురక్షితమైనవి. వీటితో ప్రమాదాలు నివారించొచ్చు. ఇళ్లలో పాత తీగలు ఉంటే మార్చుకోవాలి. మార్చుకుంటే ఎంతో మేలు. టీవీని అవసరం లేకుంటే రిమోట్‌తో కాకుండా పూర్తిగా కట్టేయాలి. బయటకు వెళ్తే ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేయాలి. ఏసీలు 24–28 డిగ్రీల మధ్య నడిపించాలి. మార్కెట్లో పలుకంపెనీలసింగిల్,డ్యూయల్ఇన్వర్టర్లఏసీలుఅందుబాటులోఉన్నాయి. నిర్దేశితఉష్ణోగ్రతకువాతావరణంమారగానేఆటోమేటిక్‌గాఆఫ్అయ్యేవాటినివాడాలి. పాతవిఉంటేసకాలంలోమరమ్మతులుచేయించాలి. ఏసీ వాడుతున్నప్పుడు ఫ్యాన్ వేస్తే గది తొందరగా చల్లబడుతుంది. ఎల్ఈడీ బల్బుల వినియోగంతో విద్యుత్తు ఖర్చు తగ్గుతుంది.

# రిటైర్డ్ కార్మికుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**టీ మీడియా,ఏప్రిల్ 28,గోదావరిఖని :**

గోదావరిఖని జిఎం కాలనీ లో సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండబోయిన సదన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి చలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండబోయిన వెంకన్న,ఆత్కూరి రాజయ్య,జూపాక రాజయ్య,మహమ్మద్,ఉంద్రాళ్ళ కొమురయ్య,సంఘ సమ్మయ్య,నగునూరి రాజయ్య,ఆయిల్ రాజ లింగురయ్య,కుండీల రాజేశం,నీలి రాంబాబు, రాములు,వేల్పుల శంకర్, భోగ లక్ష్మయ్య,తడవని లక్ష్మయ్య,రిటైర్డ్ కార్మికులు,వ్యాపారవేత్తలు, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.






# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం

**టీ మీడియా,ఏప్రిల్ 28,గోదావరి ఖని :**

ఎన్ టి పి సి టౌన్ షిప్ లోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు ఘనంగా సీమంతం కార్యక్రమం,ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ( ఈ సి సి ఈ ) డే ను అంగన్వాడీ టీచర్ సుజాత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లల అబివృద్ధిని ఆక్టివిటీస్ ని అబ్సర్వేషన్ చేసి ఆ సూచికలను అభివృద్ధి కార్డు లో స్టార్ ల రూపకంగా సూచుంచి ప్రతి ఒక్కరి పిల్లల తల్లి దండ్రుడ్రులకు తమ పిల్లల యొక్క అభివృద్ధిని వివరిస్తూ ప్రోగ్రెస్ కార్డులు అంగన్వాడీ టీచర్ సుజాత అందించారు. అంగన్వాడీ కేంద్రం చిన్నారులను ఆకర్శించేలా రక రకాల బొమ్మలు వస్తువులతో అలంకరించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సీమంతం చేసారు. తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి తల్లి శారీరక,మానసిక ఉల్లాసం ఎంతో అవసరం అని అంగన్వాడీ టీచర్ సుజాత అన్నారు. గర్భవతి చేతికి చేయినిండా గాజులు తొడిగి పూలు పండ్లతో ఘనంగా చేసారు. ఈకార్యక్రమంలో యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి,ఆయ పుష్ప విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్వాతి, అశోక్,లోకనాద్, అనసూయ,జహిరాబాను, పద్మ, తిరుపతి,సురేష్, ఉమా మహేశ్వరి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శ

**టీ మీడియా ఏప్రిల్ 28 మంథని :**

ముత్తారం మండలం పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగంటి రాజేశం గారి తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజి గారు పరమార్శించారు. వీరితోపాటు చెల్కల జితేందర్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్ల మల్లయ్య,మాజీ ఎంపిటీసి బండ సమ్మయ్య,నాయకులు చెల్కల ఓదెలు,కిషన్,ఒడ్నాల సమ్మయ్య,బత్తుల మల్లయ్య,జంగిటి తిరుపతి,ఇట్టం గట్టయ్య,బండ పోచాలు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగింది.

# వ్యవసాయ మార్కెట్లో వ్యక్తి దారుణ హత్య

**టీ మీడియా,ఏప్రిల్ 28,పెద్దపల్లి :**



పట్టపగలే మార్కెట్లో అందరూ చూస్తుండగానే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది ఓ వ్యక్తి మరో వ్యక్తిని అతి కిరాతకంగా పొడిచి చంపడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ మార్కెట్లో ఈ ఘటన చోటు చేసుకుంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పొలం కుమార్ ను ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడి తో పాటు ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని భావిస్తున్నారు.

# భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 28, ఆత్మకూర్ :**




ఆత్మకూర్ మండలంలోని జూర్యాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం – 2025 అవగాహన సదస్సులో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి, కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్, రాజా సోమ్ భూపాల్ దొర. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు భూములకు సంబంధించిన చట్టాలపై అవగాహన ఉండడం ఎంతో అవసరం అని అన్నారు. కొత్తగా వచ్చిన ఈ భూ భారతి చట్టాన్ని అవగాహన చేసుకొని తెలుసుకోవడం ద్వారా మన భూములను మనమే రక్షించుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి ద్వారా ఏర్పడిన ఎన్నో సమస్యలకు పరిష్కారం ఈ భూ భారతి ద్వారా చేయొచ్చన్నారు.

# క్రీడలతో మానసిక దృఢత్వం పెరుగుతుంది

- బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, ఏప్రిల్ 28, మేడ్చల్:**




130– సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నందు సుమారు 2.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో ప్రోత్సహించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషా చారి, దుర్గా రావు, భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, నర్సింగ్ రావు, శ్యామ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, పద్మ, అనిల్, శ్రీదేవి, సరిత, ఉమా, స్వర్ణ, ఎస్.ఆర్.నాయక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సదానంద చారి, ప్రభాకర్, జనప్రియ భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెహల్గాంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రక్తంతో చిత్రీకరణ

**టీ మీడియా,ఏప్రిల్ 28, ముదిగొండ**

పెహల్గాంలో పాకిస్తాన్ తీవ్రవాదుల దుష్చర్యలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా తన రక్తంతో ఓ కళాకారుడు చిత్రికరించాడు. వివరాల్లోకి వెళే... ముదిగొండ మండల కేంద్రానికి చెందిన మాణిక్యం అఖిల్ దాస్ అనే యువకుడు తన రక్తంతో టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఒక హృదయ విధారక సంఘటనను చిత్రీకరించాడు. ఆ దుచర్యలో బలి అయినా అమాయకుల ప్రాణాలకు సంతాపం ప్రకటించారు. నీది ఏ మతం అని అడిగి మరి కాల్చి చంపడం అమానుషం అని పేర్కొన్నారు. తీవ్రవాదాన్ని అనచకపోతే అది భవితరాలను సమూలాంగా నాశనం చేస్తుంది అన్నారు



# చలివేంద్రాం ఏర్పాటు

**టీ మీడియా,ఏప్రిల్ 28, ఖమ్మం**





ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం, చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. స్థానిక ఖమ్మం పట్టణంలో రిక్కా బజార్ సెంటర్ నందు మండే ఎండలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజల కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వెలిగేటి విజయలక్ష్మి గారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా డాక్టర్ విజయలక్ష్మి గారు తమ సొంత ఖర్చులతో మినరల్ డ్రింకింగ్ వాటర్ మరియు వాటర్ కూలర్ కు కావలసిన కరెంటును ఉచితంగా అందిస్తూ ఎంతో ఉదారతను చాటుకోవడం జరిగినది. ఈ యొక్క చలివేంద్రాన్ని ఖమ్మం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎంసీ మెంబర్ సాదినేని జనార్ధన్ రావు,కోశాధికారి ఏ గోవర్ధనరావు,మూల గుండ్ల శ్రీహరి,కొత్త సత్యనారాయణరెడ్డి,జల్లా వెంకటేశ్వర్లు,తాతా రాఘవయ్య,గజేంద్రుల నాగేశ్వరరావు,జే ఉపేందర్ రెడ్డి,వేగినాటి లక్ష్మయ్య, అనాసి రాధాకృష్ణ,కృష్ణయ్య, మోహన్ రావు,రచ్చ రామారావు,దాసు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం గావించినారు.



# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా, ఏప్రిల్ 28, వనపర్తి బ్యూరో :**

టెన్త్ క్లాస్ 90.91 బ్యాచ్ మిత్రుడు డి. మహేష్ గుండె పోటుతో మరణించడం జరిగినది. అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నందున టెన్త్ క్లాస్ మిత్రులందరు కలసి రూ.151500=00 లను జమచేసి ఒక్కొక్క ఆడపిల్ల పేరుమీద 50వేల రూపాయలు పోస్ట్ ఆఫిసులో డిపాజిట్ చేసి సోమవారం డిపాజిట్ కి సంబందించిన బుక్కులను భార్య డి.అనిత. ముగ్గురు పిల్లలకి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిత్రులు వెంకటేష్,శ్రీనివాస,సిద్ధు,చందు,డి. కిశోర్,మోహన్ సాగర్,ఉప్పాల బాస్కర్,వెంకటరమణ, జగదీశ్ రెడ్డి,అంజి,మహేష్, జిలాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యాపర్తిగా విరుజిల్లుతున్న వనపర్తి

**టీ మీడియా, ఏప్రిల్ 28, వనపర్తి బ్యూరో :**

విద్యాపర్తిగా విరుజిల్లుతున్న వనపర్తిలో గవర్నమెంట్, ప్రైవేట్ కాలేజీలలో రాష్ట్రస్థాయి మార్కులు. కనుక ఇక్కడనే చదివించండి తల్లిదండ్రులకు పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక. సోమవారం రావుస్ కాలేజీలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులు సంపాదించిన విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా సన్మానించిన ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో పాస్ అయ్యే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు నమస్కరించి , మీ పిల్లలను రాష్ట్రస్థాయి మార్కులు తెస్తున్న వనపర్తి కళాశాలలో చదివించాలని, లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేస్తూ ఆఖరికి ఫెయిల్ చేస్తున్న కార్పొరేట్ కాలేజీలకు పంపవద్దని కోరుతున్నామని హైదరాబాదు పంపితే హాస్టల్లో ఉండి విద్యార్థులు పాడైపోతున్నారని కనుక వనపర్తి లోనే చదివించి మీ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని మనవి చేస్తున్నామని, ఈ సందర్భంగా మన వనపర్తిని కాపాడుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం, ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, యాదయ్య, శివ కుమార్, వెంకటేశ్వర్లు,రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రవేట్ అస్పత్రులు రిజిష్టర్ చేసుకోవాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




**టీ మీడియా,ఏప్రిల్ 28, మహబూబాబాద్:**
జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మేనేజ్మెంట్ డైరెక్టర్లు డాక్టర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం గా ప్రతి ఒక్క ప్రైవేటు మెడికల్ ఫెసిలిటీ రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు, రేడియాలజిస్టులు గైనకాలజిస్టు, మేనేజ్మెంట్ డైరెక్టర్లు, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయుచున్న వైద్యాధికారులకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి యాక్ట్, యం టి పి ఆక్ట్, సరోగసి ఆక్ట్ ఆయుష్మాన్ భారత్ లపై నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని, చట్టానికి లోబడి అందరూ పనిచేయాల్సి ఉంటుందని ఈ యొక్క చట్టాలను అతిక్రమించినట్లయితే అపరాధ రుసుములు లేదా క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రకారం గా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వచ్చే నెలలో వైద్య ఆరోగ్య శాఖ నుండి టీములను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ప్రైవేటు మెడికల్ ఫెసిలిటీని ఇన్స్పెక్షన్ చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ఎంపీపీ యాక్టిలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్ రాములు, మహబూబాబాద్ జిల్లా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ నాయక్, తొర్రూరు సీనియర్ డివిజన్ సీనియర్ వైద్యులు, డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు,గీత,శారద, ఆశా నూడల్ ఆఫీసర్ సక్కుబాయి, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్హెచ్ఎండి పిఓ నీలోహన, సౌమిత్, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్

- డ్రోన్స్ విజువల్స్‌తో జల్లెడ పడుతున్న బలగాలు



**టీ మీడియా, ఏప్రిల్ 28, ములుగు బ్యూరో :**
కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం పోలీసు సర్కిల్?కు సరిహద్దుగా ఉన్న నల్లరాతి గుట్టలో భారీ సొరంగాన్ని గుర్తించిన విషయం తెలిసిందే. మరోవైపు ధమరి జిల్లాలోని ఖల్లారి పోలీస్?స్టే షన్ పరిధిలో సలేభట్–చమెండా అడవుల్లో డీఆర్జీ, సీఏఎఫ్? బృందాలు కుక్కర్ బాంబులు, పైపు బాంబులు, ఓ టిఫిన్ బాంబు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సూరజ్ సింగ్ పరిహార్ తెలిపారు.వెంకటాపురం మండలంలోని తాపాల నిచ్చెన సాయంతో కర్రెగుట్టల్లోకి బలగాలు చొచ్చుకెళ్లాయి. చెలిమల, ముకునూరు అడవిలో కూంబింగ్?ను నిర్వహిస్తూ ముందుకు సాగాయి. రాత్రి సమయంలో మావోయిస్టుల కదలికలను గుర్తించేందుకు పోలీసులు వెలుతురును వ్యాప్తి చేసే బాంబులను ఉపయోగిస్తున్నారని మంగవాయి, ముకునూరుపాలెం గ్రామస్థులు చెబుతున్నారు. కాగా శనివారం ములుగులోని వెంకటాపురం పోలీస్? సర్కిల్?కు సరిహద్దుగా ఉన్న నల్లరాతి (బెడెం) గుట్టలో భారీ సొరంగాన్ని గుర్తించిన విషయం తెలిసిందే. ఒక్కొక్కరే వెళ్లగలిగేలా ఉన్న రాతి సొరంగం మార్గంలో దాదాపు 80 అడుగులు లోపలికి వెళ్లి కోబ్రా, సీఆర్పీఎఫ్? బలగాలు విశాలంగా ఉన్న ప్రాంతాన్ని చూసి విస్తుపోయారు.




## సొంత ఉద్యోగులకు టోపీ పెట్టిన నందా ఫుడ్స్

**టీ మీడియా, ఏప్రిల్ 28, మేడ్చల్:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ నంద ఫుడ్స్ అనే పేరు మోసిన కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి వారి జీతాలను కట్ చేసి ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రావట్లేదు. ఏంటా అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని ఎంప్లాయిస్ పేరు తప్పుగా రాయడం ఎంప్లాయిస్ కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ తిరుగుతున్న బాధితులు. సోమవారం నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిశాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్ (మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్), ( ఐ ఎన్ టి యు సి నాయకులు ) నాగరాజ్, (సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ) ఎల్లయ్య కాక, బాల కృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్ మరియు ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రం ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

- ఖాదర్ పాష, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు

**టీ మీడియా, ఏప్రిల్ 28, వనపర్తి బ్యూరో :**
వరుసగా జరుగుతున్న చత్తీస్ ఘడ్ . తెలంగాణ రాష్ట్రంలో జనవరి 2024 నుంచి ఆపరేషన్ కగారు పేరుతో కొనసాగుతున్న ఈ మరణం హోమంలో ఇప్పటి వరకు 400 మందికి పైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మానవ విధ్వంసానికి వ్యతిరేకంగా దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా ను గళాలు వినిపిస్తూ ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో సైతం భారతదేశంలో ఆదివాసిల హక్కుల ఉల్లంఘన తీవ్రంగా చర్చకు వచ్చిన వారిని వదలకుండా ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని



తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు య0ఏ ఖాదర్ పాష తెలిపారు. వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ ను కొనసాగిస్తున్నాయని ఆరోపించారు.




## అసాంఘిక కార్యకలా చర్యలు

- దమ్మపేట పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ

**టీ మీడియాఏప్రిల్ 28,దమ్మపేట:**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలి

(మొదటిపేజీ తరువాయి..)
సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీని అంతం చేయాలని ఛత్తీస్‌గఢ్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో బలగాలను మోహరించి వారి తుడిచిపెట్టాలని కేంద్రం ప్రకటించిందనీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చివరి మావోయిస్టును చంపేదాకా వదిలిపెట్టబోమని మాట్లాడటం ప్రజాస్వామిక దేశంలో అత్యంత అభ్యంతకర విషయం అని తెలిపారు. సైన్యం తమ సొంత ఆస్తిగా ఆయన మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీ ప్రతినిధులు అడుగుతుంటే వారిని గౌరవించి పిలువకుండా తుదిముట్టించేదాకా వదలబోమనటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఆదివాసీలను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు కొనసాగిస్తున్నదన్నారు. సాయుధలైన మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య జరుగున్న యుద్ధంలా అది లేదనీ, బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడవుల నుంచి వెళ్లగొట్టేలా ఉందని చెప్పారు. అక్కడ మానవ, ఆదివాసీ, గిరిజన హక్కులను హరణ జరుగుతున్నదని వాపోయారు. ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలోని విలువైన ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర దాని వెనుక ఉన్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో తెలంగాణలోని రెండు మండలాలు కూడా ఉన్నాయని తెలిపారు. భారత్ సమ్మిట్‌లో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, ఆదివాసీ, గిరిజన హక్కులపై కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లు చేస్తే సరిపోదనీ, ఆదివాసీలపై జరుగుతున్నదాడిని ఆపేలా కేంద్రంపై ఒత్తడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 370 పేజీల ఎన్‌డీఎస్ ఏ నివేదిక తీవ్రమైన లోపాలను, పలు కీలక అంశాలను ఎత్తిచూపిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాసిరకం నిర్మాణం, డీపీఆర్ ఆమోదం లభించకుండానే పనులు చేయడం, మట్టి నమూనా టెస్టులు చేయకపోవడం, డిజైన్లలో మార్పులు, తదితర లోపాలను నివేదిక బయటపెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అందులో దానిపై సమగ్రంగా చర్చించాలని కోరారు. ఆ మూడు బ్యారేజీలు ఎంత వరకు అక్కరకువస్తాయి? మరమ్మతులు చేస్తే అక్కరకు వస్తాయా? సాధ్యాసాధ్యాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదిక డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలతో పాటు పంజాబ్, పలు రాష్ట్రాలు నష్టపోయే ప్రమాదం ఉందనీ, అందుకే ఆ ప్రాంతాల్లో దీనిపై వ్యతిరేకత వస్తున్నదన్నారు. జనాభా నియంత్రణను విజయవంతంగా చేపట్టిన రాష్ట్రాలను నేరం చేసినట్టుగా చూపి సీట్లు తగ్గించడం తగదన్నారు. అదే సమయంలో జనాభా విపరీతంగా పెరిగిన బీజేపీ పాలిత యూపీ, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సీట్లు పెరుగుతాయనీ, డీలిమిటేషన్ వెనుక బీజేపీ రాజకీయ లబ్ది ఉందని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో ఇప్పుడున్న ఎంపీ సీట్ల నిష్పత్తి ప్రకారం సీట్లు పెంచాలన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. వెనుకబడిన సామాజిక తరగతుల వారిని సామాజిక అణచివేతలకు, సాంఘిక బహిష్కరణకు గురిచేస్తున్న వీడీసీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాళ్లరాంపూర్‌లో రూ.5 లక్షలు ఇవ్వలేదనే కారణంతో గీతకార్మికులను వీడీసీ గ్రామ బహిష్కరణ చేయడం, దేవాలయంలోకి రాకుండా అడ్డుకోవడం క్షమించరాని నేరమన్నారు. వీడీసీ ముసుగులో తాటివనాన్ని తగులబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, పెత్తందారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ, రెవెన్యూ అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోకపోవడంపై తప్పుబట్టారు. మంచిర్యాల జిల్లాలో కన్నయ్య అనే ఆదివాసీతోని చిన్నన్నరెడ్డి అనే వ్యక్తి పాలేరు పనిచేయించుకుని జీతం ఇవ్వకపోగా...అతని ఎకరా భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అన్యాయమన్నారు. దీంతో ఆ పెత్తందారీ ఇంటి ముందే పురుగుల మందు తాగి కన్నయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఘటన జరిగి 15 రోజులు అవుతున్నా పోలీసులు ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయకపోవడాన్నీ, పెత్తందారుడిని కాపాడే ప్రయత్నం చేయడాన్ని తప్పుబట్టారు. ఈ కేసుతో సబంధం ఉన్న ముగ్గురిపైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరా భూమిని తిరిగి కన్నయ్య భార్య పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలనీ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలో 700 మంది పేదలకు ప్రభుత్వం ఇండ్ల పట్టాలిచ్చిందనీ, వాటిలోకి పేదలు వెళ్లకుండా ఆర్ ఎఫ్ సీ యాజమాన్యం అడ్డుకోవడం సరిగాదని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఫార్మాసిటీ ప్రాంతంలో రైతుల నుంచి భూములను లాక్కోవడాన్ని సీపీఐ(ఎం) ఖండిస్తోందన్నారు. మే ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు మేడే ఉత్సవాలను ఊరూరా చేయాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి..)
సమీపంలోని కోనప్పరెడ్డిపల్లి శివారులో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు స్పాట్‌కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పాకాల రోడ్డు ప్రమాదానికి గురైన వారిని తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు పోలీసులు. తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరిన ఏడుగురు వ్యక్తులు, పాకాల వద్ద కారు ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని బలంగా ఢీకొట్టారు. దీంతో కారు.. కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. దీంతో ఐదుగురు వ్యక్తులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మరో వృద్ధుడు, ఒక చిన్నారి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంటైనర్ కింద చిక్కుకున్న కారు అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు, మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. తిరుపతి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అధికారులను సీఎం ఆదేశించారు. క్షతగాత్రులకు రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా సాయం అందేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు.

## మీ బడ్జెట్ మా సైనిక బడ్జెట్‌తో సమానం కాదు

- ఎంఐఎం అధినేత అసదుద్దీన్

**టీ మీడియా,ఏప్రిల్ 28,హైదరాబాద్:**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాద దాడి తర్వాత దాయాది దేశం పాకిస్తాన్ పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా మండిపడ్డారు. పాకిస్తాన్ సర్కార్, దాని నిఘా సంస్థ %×ూ×% యొక్క అక్రమ సంతానమే ఉగ్రవా ద సంస్థ లష్కరే తోయిబా అని ఆరోపించారు. పాక్ ను ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (%ఖీూుఖీ%) గ్రే లిస్ట్‌లో ఉంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక, భారత్ పై అణు బాంబులు వేస్తామని హెచ్చరించిన పాక్ మంత్రిపై ఒవైసీ విరుచుకుపడ్డారు. గుర్తుంచుకోండి, కేవలం అరగంట వెనుకబడి లేరు, భారతదేశం కంటే అర్ధ శతాబ్దం వెనుకబడి ఉన్నారు అని ఎద్దేవా చేశారు. మీ దేశ బడ్జెట్ మా సైనిక బడ్జెట్‌కు కూడా సమానం కాదని అన్నారు. హిందు– ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టించడానికే పాకిస్తాన్, ఐఎస్ఐ, లష్కరే తోయిబా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కాగా, భారత్ లో రక్తం ప్రవహిస్తుంది, అని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పీపీపీ, చైర్మన్ బిలావల్ భుట్టో–జర్దారీ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా మండిపడ్డారు. ముందు మీ తల్లిని ఉగ్రవాదులు చంపారు.. ఆ విషయం తెలుసుకుని మాట్లాడుతూ.. చిన్న పిల్లల్లాగా మాట్లాడ కూడదని సూచించారు. పాకిస్తాన్ పై మేము ఎలాంటి కుట్రలు చేయడం లేదు.. కానీ, వారు ఏదైనా చేస్తే, ప్రతిస్పందనకు సిద్ధంగా ఉండాలి అని హెచ్చరించారు. రక్తం ప్రవహిస్తే, అది మన వైపు కంటే వారి వైపు ఎక్కువగా ప్రవహించే ఛాన్స్ ఉందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.





# హరిరామ్ బ్యాంక్ లాకర్లను ఓపెన్ చేయనున్న ఏసీబీ అధికారులు

**టీ మీడియా,ఏప్రిల్ 28,హైదరాబాద్:**
కాలేశ్వరం ఈఎన్‌సీ హరి రామ్ కేసులో ఏసీబీ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆయన నివాసంలో సోదాలు చేసి భారీగా అక్రమ ఆస్తులను ఏసీబీ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. హరి రామ్‌పై ఆదాయనికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. ఆయనకు చెందిన మూడు బ్యాంక్ లాకర్ల ను ఓపెన్ చేయనున్నారు. ఇప్పటికే రూ. 200 కోట్ల స్థిర చరా ఆస్తులను అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. ఒక్క గజ్వేల్‌లోనే హరీ రామ్ 30 ఎకరాల భూములు కొనుగోలు చేశారు. కాలేశ్వరం నిర్మాణం సమయంలోనే ఆయన భారీగా ఆస్తులనుకూడాపెట్టుకున్నారు. ఏసీబీ కస్టడీ పిటిషన్..ఏసీబీ అధికారులు హరీ రామ్‌ను అరెస్ట్ చేసి రీమాండ్‌కు తరలించారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీగా ఆయన వ్యవహరించారు. హరీ రామ్‌ను అధికారులు కస్టడీలోకి తీసుకొని విచారించాలని భావిస్తున్నారు. ఈ మేరకు సోమవారం కోర్టులో కస్టడీ పిటీషన్ దాఖలు చేయనున్నారు. కస్టడీలోకి తీసుకుని విచారిస్తే మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. కాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన కాళేశ్వరం ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ కూడ బెట్టిన ఆస్తుల విలువ రూ.200 కోట్ల పైమాటేనని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, తన బినామీల గుట్టును హరిరామ్ బయటపెట్టలేదని సమాచారం. దీంతో ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టాలని ఏసీబీ భావిస్తోంది. హరిరామ్‌ను శనివారం అదుపులోకి తీసుకున్న అధికారులు ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచారు. న్యాయమూర్తి 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ విధించగా హరిరామ్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రాజెక్టుల్లో హరిరామ్ కీలకపాత్రకాళేశ్వరం ప్రాజెక్టు సహా నీటిపారుదల శాఖలోని పలు ముఖ్యమైన ప్రాజెక్టుల్లో హరిరామ్ కీలకపాత్ర పోషించారు. హరిరామ్ చేతుల మీదుగా వేలకోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల పనులు జరిగాయి. ఈ క్రమంలోనే హరిరామ్ భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో రూ.200 కోట్లకు పైగా విలువ ఉండే ఆస్తులను ఇప్పటి వరకు గుర్తించామని అధికారులు అంతర్గత సంభాషణల్లో పేర్కొంటున్నారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం ఉన్న మర్కూక్ మండలంలో హరిరామ్ 28 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో హరిరామ్‌కు రెండు విల్లాలుండగా వాటి విలువ రూ.10 కోట్లకు పైనే ఉంటుందని సమాచారం. ఇక, హైదరాబాద్‌లోని శ్రీనగర్‌కాలనీ, మాదాపూర్, నార్సింగ్ ప్రాంతాల్లో ఆయనకు ఉన్న ఫ్లాట్ల విలువ రూ.10 కోట్లకుపైనే ఉంటుందని అంచనా. ఏపీ రాజధాని అమరావతిలో హరిరామ్‌కు ఉన్న వాణిజ్య స్థలం విలువ రూ.20 కోట్లు ఉండవచ్చునని చెబుతున్నారు. ఇవే కాక, పటాన్‌చెరు లాంటి కీలక ప్రాంతంలో 20 గుంటల స్థలం, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు, బొమ్మలరామారంలో ఆరు ఎకరాల మామిడితోటలో ఖరీదైన ఫామ్‌హౌస్, కొత్తగూడెంలో ఓ వాణిజ్య సముదాయం, కుత్బుల్లాపూర్, మిర్యాలగూడలో ఇళ్ల స్థలాలు గుర్తించారు. హరిరామ్‌కు చెందిన కొన్ని బ్యాంకు లాకర్లు ఇంకా తెరవాల్సి ఉంది.